



స్వచ్ఛంగా, నీలంగా వున్న ఆకాశంలో మెల్ల మెల్లగా మబ్బుతెరలు ఒక్కటొక్కటిగా చేరుకుంటున్నాయ్. ప్రొద్దుట్నుంచీ కాసిన ఎండ ప్రభావంతో విసుగుచెందిన శరీరాలను సేదదీర్చేట్లుగా మార్పుచెందుతోంది వాతావరణం.

విపరీతపు వేడిమితో విసిగిపోయిన ప్రకృతీ, పరిసరాలూ అన్నీ చల్లదనం కోసం తపిస్తున్నాయా? అనిపిస్తోంది. పుడమితల్లి ఆత్రంగా, ఆశగా, తనలోని తాపాన్ని చల్లబరచమని అంబరుని అర్థిస్తోన్నట్లు కన్పిస్తోంది.

ఇంటి ముందున్న లాన్‌లో అసహాయంగా అటూఇటూ తిరుగుతోంది వృణితాదేవి. ఆమె మనస్సంతా ఆందోళనగా, అయోమయంగా అయినట్లుంది. మాటిమాటికీ చేతికున్న వాచీ చూసుకొంటోంది. తన కతిసామీప్యాన గల గేటువంకే చూస్తోంది. మధ్యమధ్య సుదూరంగా కన్పించే తారురోడ్డు వంకను కూడా దృష్టి సారిస్తోంది. ముఖంలో విసుగూ, కళ్ళలో ఆత్రం, పెదాలపై నిట్టూర్పూ, చేతుల కదలికలో చిరాకూ, నడకలో అంగారూ స్పష్టమౌతున్నాయ్.

అంతలో గేటు చప్పుడయింది. ఆత్రంగా తలెత్తి చూసింది నిరాశ చెందింది. పిల్లలిద్దరూ గేటు తెరుచుకొని వస్తున్నారు.

తను ఇంతగా ఎదురుచూస్తున్న అనిల్ రానేలేదు. ఏమయ్యిందో? తను వెళ్ళేటప్పుడే మరీ మరీ చెప్పింది కూడా తొందరగా బయలుదేరి ఈరోజు సాయంత్రానికల్లా వచ్చేసేయమని.

ఎంతో బుద్ధిమంతుడిలా తలూపి మరీ వెళ్ళాడతను. నిజమేననుకొంది తను. అందుకే ఆశగా ఇలా ఎదురుచూస్తూ నిల్చుంది.

అతనికిదంతా గుర్తుంటుందా ఏమన్నానా? ఎంతసేపూ తనూ, తన ఆఫీసూ, తన స్నేహితులూ, తన కేంపులూ, హడావిడీ. అంతేగా? ఇవతల తను ఎన్నని చూసుకోగలదు. అక్కడికీ, ఇల్లూ, పిల్లలూ ఇవన్నీ చూసుకోవటానికి, అమ్మ వచ్చి తనకి సహాయంగా

నిలచింది కాబట్టి, సరిపోయింది. లేకపోతే ఇంకేమైనా వుందా?

అసలు తను ఏమడిగిం దతన్ని?

నగలా, కాదు. నాణ్యాలా? అసలే కాదు. చీరలూ అంటే అవీ కోరనేలేదు. హంగూ, ఆర్భాటం, డాబు, దర్జాలు కూడా తా నతడినుంచి ఆశించలేదు.

సినీమాలు, షికార్లు, పిక్నిక్‌లు ఏనాడూ అడగలేదు. అలాగని అతడు అవన్నీ తనకు లోటుచేశాడా అని కాదు.

తను ఒక రచయిత్రి. అందులోనూ పెద్ద పేరున్న రచయిత్రి. ఎప్పుడూ కథలూ, నవలలూ వ్రాస్తూనో, వాటికి మేటర్ గురించి ఆలోచిస్తూనో, సతమతంగా వుంటోంది.

అవి తనే వూహించి, వ్రాసి, వివిధ పత్రికలకూ .... వాటికి, పంపిస్తోంది. మొదట్లో అతడే పరిశీలించి, సూచనలిచ్చి, ఎంకరేజ్ చేస్తుండేవాడు. రానురానూ పని కూడా అతనికి వీలుకావటంలేదు.

తన కథలు ఫెయిర్ కాపీ కూడా వ్రాసిపెట్టమని ఏనాడూ రిక్వెస్ట్ అయినా చేయలేదుగా తాను!

కాపీ రోజులు మారిపోతున్నాయ్. కాలం పూర్తిగా మారిపోయింది. ఇంత కాలం ప్రజలకు కావాల్సిన కథావస్తువు కమనీయంగా చిత్రించి అందించగలిగిన తాను, ఇప్పుడుకూడా వాళ్ళకు కావాల్సిన, వాళ్ళు కోరుకొంటున్న, వాళ్ళు ఆనందించదగ్గ విషయాలనే కథనంద్వారా చెప్పగలిగితే బాగుంటుంది.

ముందురోజుల్లో చరిత్రలోని సంగతులు, రాజులూ_రాజ్యాల కథలు, గాథలుగా మనుష్యుల్ని అలరించేవి. జరిగిపోయిన కాలంనాటి వీరశౌర్య ధైర్య సాహసోపేత గాథల్ని వింటూ జనం మైమరచిపోయేవారు.

తరువాత ప్రస్తుత దేశకాల పరిస్థితుల్లో ప్రజలు ప్రేమికులుగా ఇరుగు పొరుగులుగా తా మనుభవిస్తున్న సమస్యలకు సంబంధితంగా వచ్చిన కథలు, నవలలూ, సినీమాలూ అందించడం మొదలుపెట్టారు.

రానురానూ రాజకీయాలతో కలుషితమైన నేటి వాతావరణమూ, ముఠాలు దోపిడీదార్లతో పీడితమయమైన ఈనాటి సామాజిక వాతావరణంలోని ప్రజలే రచనలలోని పాత్రలు అయ్యారు. వాటికి ఎంతో ఆదరణ లభించసాగింది.

అవన్నీ వాళ్ళ కళ్ళముందు కట్టినట్లుగా సమస్యల నెన్నుకొని చక్కటి శైలితో పాఠకులను పరవశుల్ని చేసింది తాను.

మరి ఈనాడో? ఇప్పుడలా కాదుగా మరి.

ఇప్పుడవన్నీ ఎవ్వరికీ అక్కరలేదు ఇప్పుడిది కొత్త యుగం. ఆలోచనలూ, ఆచరణలూ అన్నీ క్రొత్తవే.

స్పీడ్.. స్పీడ్... స్పీడ్.

వాహనాలూ, విహారాలూ, పనులూ_ ప్రాకులాటలూ అన్నీ స్పీడే మరి అన్నిటి

కంటే అత్యంత వేగంతో పయనించ గలవి, ఆలోచనలు....అన్నారు పెద్దలు.

అంచేత ఆ ఆలోచనలు ఇంకా స్పీడ్‌గా పరుగులు తీయాలి కదా! ఆ ఆలోచనల పరుగుల మహత్యమే ఈనాటి రచనా ప్రవాహాలు. ఆ ప్రవాహపు వేగాన్ని అందుకొని తానుకూడా తన రచనా స్థాయిని నిలబెట్టుకోగలగాలి. అందుకే ఈ ఆలోచన.

తన ఆవేదనని అర్థంచేసుకోమం టుంది భర్తని

ఈనాటి రచనలలో స్వంతంగా ఆలోచించి వ్రాసేందు కేంలేదు. ఎన్నో సంగతులు తెల్సుకోవాలి. ఎన్నో విషయాలూ, వాటి వివరణలూ సేకరించాలి. ఎంత మందినో కల్సుకోవాలి. మరెందరినో సలహా సహకారాలు కోరాలి. తన సందేహాలను ఇంకెందరిచేతనో నివృత్తి చేసుకొని అప్పుడు ప్రారంభించాలి తన రచనలు.

ఇవన్నీ తనవల్ల అయ్యేవేనా అసలు?

అనిల్ వ్యవహారరీత్యా ఎందరినో కలుస్తుంటాడు. అలాంటప్పుడు తానూ అతడితో వెళ్ళగల్గితే కొంతవరకూ పని జరుగుతుంది. లేదా అతడే తన సందేహాలు తెలిపి, వారివద్ద సమాధానాలు తెల్సుకొని రావచ్చు అప్పుడప్పుడూ. ఇదే తానిప్పుడు అతడ్ని కోరుతోన్నది. దాని క్కూడా అతడికి తీరకలేకపోతేఎలామరి? తన రచనలు చాలవరకు ఈ కారణం గానే సగంలో ఆగిపోయాయి.

అది గుర్తుకువచ్చి బాధకలిగింది రచయిత్రి సృజితాదేవికి.

అంతలో గేటు చప్పుడయింది. ఈసారి యధాలాపంగా తలెత్తి చూసిన ఆమెకు ఆనందం కలిగింది. గేటు తెరుచుకొని అనిల్ లోపలికి వస్తున్నాడు. వెనుకే అతడి సామాను రావటంతో, అవన్నీ వరండాలో పెట్టించి, పర్సు తీసి డబ్బిచ్చి పంపేశాడు. కుర్చీలో కూర్చొని బూట్లు విప్పుకొంటున్నాడు. సృజిత ఫ్యాన్‌స్విచ్ ఆన్‌చేసి వచ్చి అతడి ప్రక్కనే వున్న కుర్చీలో కూర్చొంది. అంతలో తల్లి శారదమ్మ కాఫీ తీసుకు వచ్చి అల్లుడి కిచ్చింది.

"ఇప్పుడేనా బాబూ రావటం. ప్రయాణం బాగా జరిగిందా?" అంటూ ప్రశ్నించింది.

"ఆ....ఆ.... బాగానే జరిగిందండీ" అంటూనే కప్పు అందుకొన్నాడు. ఆవిడ పనిమీద లోపలికెళ్ళిపోయింది.

అతడేం మాట్లాడకుండా మెల్లగా కాఫీ త్రాగుతూ వుండిపోయాడు. కొద్దిసేపు ఆగి చూసింది సృజిత. అయినా అతడి మౌనంలో మార్పు రాలేదు. ఇక వుండబట్టలేక "ఏమైందండీ?" అంటూ ప్రశ్నించింది.

"ఏమిటి?" ఎదురడిగా డతడు.

"అదే....అలా మౌనంగా, అదోలా వున్నారేమిటి?" అనడుగుతుం దమకొ



న్నాడు. కానీ, అందుకు వ్యతిరేకంగా "అదేనండీ నేను చెప్పాను గదా, మీరు వూరెళ్తూంటే.... అక్కడున్న మీ స్నేహితుడు రామకృష్ణని ఒక విషయం కనుక్కోమని. అదేమైందని అడుగుతున్నాను. మీ అంతట మీరే చెప్తారేమో అనుకొంటే, అలా వుండిపోయాతని నేనే అడగాల్సొచ్చింది."

"దేనికైనా సమయం, సందర్భం వుండాలంటారు" అన్నాడు.

"ఇప్పుడేమైందని? నవలల పోటీకి సమయం మించిపోతోంది. ఈ రోజు సాయంత్రానికి వచ్చి ఏ సంగతి మీరు చెప్పేస్తే, రాత్రికి రాత్రి కూర్చొని మిగతా భాగం పూర్తిచేసేస్తే, రేపు తెల్లారగానే పంపితేనే గానీ సమయానికి అందుకోదు. అదే కదా నా ఖంగారు."

అతడేమీ మాట్లాడలేదు. ఖాళీయైన కాఫీకప్పు క్రిందపెట్టి వూరుకొన్నాడు. అతడి మౌనం సృజితకు చిరాకనిపించింది.

"నే నింతవరకూ ఎంతో ఆత్రంగా మీకోసమే ఎదురుచూస్తూ గేట్లో పడిగాపులు కాసి కాసి, ఆఖరికి మీరు వచ్చేశారనుకొంటూ సంతోషంగా వచ్చి కూర్చుంటే, ఏమి టసలు మాట్లాడరు?" నిలదీసిం దతడిని.

"ఛీఛీ." అంటూ చిరాగ్గా లేచి తన గదిలో కెళ్ళిపోయాడు అనిల్. విస్తుపోయింది సృజిత. "ఇదేమిటి? ఎప్పుడూ లేని

ఇలా ప్రవర్తిస్తున్నారేమిటి!" ఓ క్షణం అతడివెంటే వెళ్ళి అనునయపరిచి అడగాలనుకొన్నా, ఆతడికి లేని అనునయం తనకేనా ఏమిటి? చిరాకుపడేందుకైనా అర్థం పర్థం వుండాలి. చిరాగ్గా వుంటే, ఆ సంగతే చెప్పి, తర్వాత చెప్తాలే అని సానునయంగా చెప్పరాదూ!" అనుకోగానే బాధనిపించి, తనూ లేచి, పిల్లలగదివైపు వెళ్ళింది

అక్కడ పిల్లలిద్దరూ ఎడమొఖం, పెడమొఖంగా వున్నారు. ఒకరివైపొకరు చూడ్డానికి కూడా ఇష్టంలేనట్లుగా కన్పిస్తున్నారు.

"టీ చల్లారిపోయిందమ్మా విజితా! తాగకుండా అలా వుంచేశావేం?" అని ప్రశ్నించింది సృజిత.

"ఆ గ్లాసులో నేనేం తాగను. అమ్మమ్మ కెన్నిసార్లు చెప్పినా, మర్చిపోయి, అన్నయ్యగ్లాసులో తెచ్చి నాకిస్తుంది అందుకే తాగలేదు" కూతురి వంకాయిష్ అది. "పోనీ మవ్వెళ్ళి నీ గ్లాసులో పోసుకుని త్రాగొచ్చుగా."అంది సృజిత. "అలా అనే బదులు అసలు ఆ గ్లాసులో ఆదెందుకు తాగదో కనుక్కోరాదూ" అప్పుడే వచ్చిన శారదమ్మ అడిగింది.

"ఏంటమ్మమ్మా! ఆ గ్లాసులోనే వాడు ఇంటికొచ్చిన వాడి ఫ్రెండ్సందరికీ మంచినీళ్ళు అవీ యిస్తాడు. అటికి ఆ గుడిసెల్లో వుండే రాజా, రాముధాళ్ళూ వచ్చినా వాళ్ళతో అది వాళ్ళకూ అందులోనే ఇస్తాడు. అసహ్యంగా నేనెలా తాగుతానేం?" ఆరిందాలా అంది విజిత.

సృజితాదేవి మనస్సు చిరాగ్గా వుందేమో, యధాలాపంగా విని వూరుకొంది తప్ప. ఏం అనలేదు. శారదమ్మా విజితా కూడా ఆశ్చర్యపోయారు సృజిత మౌనానికి.

తల్లి తనని ఏమన్నా అంటుందేమో అనుకొన్న ప్రదీప్ కూడా చిత్రంగా చూశాడు తల్లి వంక.

అక్కడ్నుంచి వెళ్ళిపోయింది సృజిత. శారదమ్మగారు ఏదో అనుకొంటూనే ఆ టీగ్లాసు తీసుకొని మెల్లగా వంటింటి వైపుకి వెళ్ళిపోయింది. అక్కడే మిగిలిపోయిన పిల్లలిద్దరూ ప్రశ్నార్థకంగా ఒకరివైపొకరు చూసుకొన్నారు. మళ్ళీ ఏం తెలీదన్నట్లు కళ్ళతోనే జవాబిచ్చుకొని పుస్తకాల్లో తలదూర్చారు.

అంతలో ఏదో గలభా వినిపించింది. ఏడుస్తూ కొడుకు నెత్తుకొని వచ్చింది మల్లమ్మ. ఆ ఏడ్పూ గొడవా వినిపించగానే ఎవరి గదిలోంచి వారు బయటికి వచ్చేశారు. అందరూ వరండాలో చేరారు. వరండా మెట్లదగ్గర కూలబడి, కొడుకుని ఒళ్ళో కూర్చోబెట్టుకొని వెక్కుతోంది మల్లమ్మ.

మల్లమ్మ అదివరకు ఆ యింట్లో పని చేసేది. ప్రస్తుతం మానేసినా, అప్పు

డప్పుడు వచ్చి అవసరానికి డబ్బడిగి, తోచిన పనేదో చేసిపోతూవుంటుంది. దాని కొడుకు రాజా మాత్రం రోజూ వచ్చి ప్రదీప్‌తో ఆడుతూంటాడు.

"ఏమిటి మల్లమ్మా? ఏమైంది?" శారదమ్మ అడిగింది.

"రెండ్రోజులు పైగా బాగా జ్వరం వచ్చిందమ్మా. ఇంట్లోనే పడుకొన్నాడు. ఇవ్వాళ పొద్దుట్నుండీ లేవలేదనుకొంటున్నా ఇందాక లేచినప్పట్నుంచీ కళ్ళు కనపడదంటూ గొడవచేస్తున్నాడు. నా కొడుక్కి కళ్ళుపోయినాయిరా దేముడా! నేనేంచేతును బాబూ" అంటూ ఏడుస్తోంది.

మనస్సంతా వికలమైపోయినట్లవ్విందిన సృజిత లోపలికి వెళ్ళిపోయింది. శారదమ్మ మల్లమ్మ చేయి పట్టుకొని ఏదో ధైర్యం చెప్తోంది.

"ఉండు. షర్టు వేసుకొని వస్తాను. డాక్టర్ దగ్గిరికి తీసికెళదాం." అంటూ లోపలికెళ్ళాడు అనిల్. విజిత, ప్రదీప్ లిద్దరూ రాజుకు చెరో ప్రక్కనా కూర్చొని ఏదేదో మాట్లాడించాలని చూస్తున్నారు. తమతో రోజూ ఆటలకొచ్చే రాజుకి కలిగిన ఈ దీనస్థితిని చూస్తుంటే, వాళ్ళకి కళ్ళల్లో నీరు వూరసాగింది. అంతలో లోపల్నుండి వచ్చాడు.

"పదండి వెళదాం" అని అతడన టంతో వాళ్ళు వెళ్ళిపోయారు. దీనవదనాలతో నిలబడిపోయిన పిల్లల్ని, చెరో చేత్తో దగ్గిరికి తీసుకొని లోపలికి నడిపించు కెళ్ళింది శారదమ్మ.

"ఎందుకు అమ్మమ్మా రాజుకి కళ్ళు కనపడ్డంలేదు?" ఇద్దరూ ఒక్కసారే ప్రశ్నించారావిడ్ని. వాళ్ళ వీపు నిమురుతూ "అందుకేనర్రా స్కూలుదగ్గర అవీ ఇవీ కొనుక్కు తినకూడదంటాను నేను. రోజూ కల్తీ నూనెల్తో తయారుచేసే పదార్థాలు కొనుక్కు తింటాడట వాడు. పాపం వాడికేం తెలుసు అలా తినకూడదని? వాళ్ళమ్మ పనుల్లోకి పోతుంది. ఏమీ ఇంట్లో చెయ్యలేదుగా పాపం. అందుకే వాడు తనదగ్గరున్న పైసలకి చవగ్గా వచ్చినదేదో కొనుక్కు తింటుంటాడట. ఆ కల్తీ నిలవనూనెలతో చేసిన పదార్థాల ఫలితంగా వాడికి రెండ్రోజులై జ్వరం వచ్చింది. లంఖణాలతో అదే తగ్గుతుందిలే అనుకొని డాక్టర్ దగ్గిరికి వెళ్ళలేదు. ఈ రోజు కళ్ళు కూడా కన్పించకుండా చూపు దెబ్బతిందిట. వ్చ్. ఎప్పుడేం వస్తుందో తెలీకుండావుంది" అన్నదావిడ బాధగా.

"అయ్యో పాపం." అన్నారు పిల్లలిద్దరూ.

"అయితే ఇంక రాజుకి కళ్ళు రావంటావా అమ్మమ్మా!" మాతో ఆడుకోడానికి రాలేడా అమ్మమ్మా?" మళ్ళీ ప్రశ్నించారు.

"ఏమో! ఏమౌతుందో. ఆ దేముడికి తెలియాలి. మాయదారి కాలం మాయదారి కల్తీలూను. డాక్టరేమంటాడో చూడాలి. మీరు పోయి చదువుకోండి."

అంటూ ఇద్దర్నీ గదిలోకి పంపేసింది.

వంటగదిలోకి వెళ్లేసరికి అక్కడున్న పదార్థాలు చూసి భయంవేసింది ఆవిడకి. బియ్యం, పప్పులు, పొడులు, ఊరగాయలు సమస్తం బజారువే. ఆఖరికి సాంబార్ పొడి, మసాలా పొడులు, మెత్తని ఉప్పుతో సహా రెడీగా తెచ్చి వాడుకొంటారు వీళ్లు. ఏది కల్తీయో, ఏది మంచిదో ఆ దేముడు కూడా చెప్పలేడు బహుశా! ఇక నూనెల సంగతి అడిగే పనే లేదు. ఈ పిల్లలు సవ్యంగా పెరిగి పెద్దవాళ్ళవగలరా అన్పించిం దావిడకి.

మనస్సులో ఆందోళన వున్నా, తప్పని సరి కాబట్టి వంట ముగించింది ఆవిడ. అన్నీ టేబిల్‌మీద అమర్చేసి, అందర్నీ భోజనాలకు పిలిచింది. ఆంతలోనే అనిల్ కూడా వచ్చాడు.

"ఏమైంది? రాజు ఎలా వున్నాడు? డాక్టర్‌గారు ఏంచెప్పారు?" అందరూ ఆతనిచుట్టూ మూగి అడిగిన ప్రశ్నలివి.

"డాక్టర్ మాత్రం ఏమంటాడు? ఏవో మందులిచ్చాడు. మళ్ళీ రేపు రమ్మన్నాడు. చూపు వచ్చేదీ లేనిదీ చెప్పలేనన్నాడు. ఏవో కల్తీనూనెల వాడకంవల్ల సంభవించే జబ్బుట అది. జ్వరం రాగానే వచ్చివుంటే ఇంతదాకా రాకపోవచ్చేమో అన్నాడు. ఇంతకీ వాడి బ్రతుకు ఏం కానుందో," ఇదీ అనిల్ జవాబు.

"ఏమిటో ఖర్మ! ఏ కొందరి దురాశకో అందరూ బలికావడం అంటే ఇదే." గొణుక్కుంది శారదమ్మ.

"నేనే గనుక పెద్దగా అయ్యానంటే కల్తీచేసేవాళ్ళందరి కళ్ళూ పొడిచి పారేస్తాను." ఆవేశంగా అన్నాడు ప్రదీప్

"కళ్ళు లేకపోయినా చేత్తో కల్తీలు చేస్తుంటారుగా! అందుకే నేనే పెద్దగా అయితేనా! కల్తీలు చేసేవాళ్ళందర్నీ చంపిపారేస్తాను" వీకంటే నేనే తెలివి గలదాన్నన్నట్లుగా గర్వంగా చూసింది విజిత.

"సరే. సరే. అందరూ అన్నీ చేయాలంటే ముందు బలం రావాలిగానీ, పదండి భోంచేద్దురుగాని" అంటూ పిల్లల్ని లేవగొట్టిందామె.

అందరూ కూర్చొన్నారు; ఒక్క శారదమ్మ తప్ప.

"మీరూ కూర్చోండి అత్తగారూ! వద్దన్నా వినకుండా వంటమనిషిని మాన్పించేసి, ఆ పనంతా మీ నెత్తినేసుకున్నారు. అది చాలక ఇంకా వడ్డన కూడానా? ముందు మీరు కూర్చోండి. మీరు తింటేనే మేమంతా తినేది." అంటూ గోడవచేశాడు అనిల్.

"అదికాదు బాబూ" అంటూ ఆవిడేదో చెప్పబోతుంటే, "ఇంక మీరేం చెప్పకండి, ఎప్పుడైనా మీరూ మాతోపాటుగా తినాల్సిందే. మరొక్కమాటు కాదన్నారంటే, నేను చెయ్యి కడుక్కోవాల్సొస్తుంది" అని బెదిరించాడు అవిత్ని.

గబా లేచి ముఖం కడుక్కొని వంటగది లోకి వచ్చింది.

కాఫీకప్పు తెచ్చి చేతికిచ్చింది తల్లి. "అమ్మా! నన్నుకూడా లేపకపోయావా? ఒక్కదానివీ అంతా చేసుకొన్నావా? పని మనిషి వచ్చిందా లేదా? పిల్లలు అసలే విసిగించివుంటారు నిన్ను." నొచ్చుకొంటూ అంది సృజితాదేవి.

"ఆపవే బాబూ నీ ప్రశ్నలు. నాకేం ఒచ్చింది కాలేదులే. నవలేదో వ్రాయడం మొదలెట్టావుగా! అందుకని రాత్రంతా మేలుకొని అది పూర్తిచేస్తూ వుండిపోయా వేమోనని నేనే లేపలేదు. పూర్తయ్యిందా ఇంతకీ." ప్రశ్నించిందావిడ ఆత్రంగా.

'లేదన్నట్లు' తలాడించి, "అది పూర్తికావాలంటే నాకు కొన్ని సందేహా లొచ్చాయి. సబ్జెక్ట్ తెలీనిదే ముందుకు సాగటం ఎలాగన్పించి, ఈయన వూరెళ్తుంటే, అక్కడ వారి ఫ్రెండ్స్‌ని అడిగి సమాధానం తెల్సుకురమ్మన్నాను. వచ్చింతర్వాత అదేదో చెప్తేగా! అందుకే అక్కడే ఆగిపోయింది మరి." నిస్పృహతో అంది.

"అవును మరి. అతని బాధలో అతనున్నాడాయె." అంది శారదమ్మ.

"బాధా! ఆయనకేం బాధా!" ఆశ్చర్యపోయింది సృజిత.

"వూరెళ్లాడుగా పాపం. అక్కడ తన ఆఫీసుపని చూసుకొని, ఆ తర్వాత నువ్వు రాస్తున్న ఆ సైన్స్‌ఫిక్షన్ నవల గురించి, ఆ స్నేహితుడ్ని కల్సుకొందా మనీ వెళ్ళాడుట. వెళ్లేసరికి ఆయన శవం వుందిట ఇంట్లో. భార్యా, పిల్లలూ ఒకటే గోలట పాపం. జబ్బుచేసిన మనిషిని అయిన వాళ్లూ, డాక్టర్లూ కూడా, శత ప్రయత్నించి కూడా కాపాడలేకపోయా రుట. దానికారణం నకిలీ మందులేనట. ప్రాణానికెంతో ఆధారమైన తిండి కల్తీ. దానివలన ఏదైనా జబ్బుచేస్తే సరయిన మందు వాడాలనుకొంటే ఆ మందులేమో నకిలీవి. ఇంక చేసేదేం వుంది. పెరట్లో అరటిచెట్లు వేసుకొని రోజూ అరటిపళ్ళు తింటూ గడుపుకోవటం నయమేమో అన్పిస్తోంది కాలంలో."

"ఆలాగా! పాపం ఆయన పోయారా? నాకసలు తెలీనే తెలీదు, అందుకే మామూలుగా అడిగాను ఏం చెప్పారంటూ. భార్యా పిల్లలూ ఎంత బాధపడ్తున్నారో పాపం. ఛ.ఛ. ఇలా ఎందుకవుతోంది? నాకసలేం తోచకుండా వుందివన్నీ వింటూంటే." బాధపడింది సృజితాదేవి.

"చూడు సృజీ! నువ్వేమి అనుకో నంటే, నేనొక మాట చెప్తాను." అంటూ కూతురిదగ్గరకొచ్చి ప్రక్కనే వున్న కుర్చీలో కూర్చుందావిడ.

"చెప్పమ్మా! ఇందులో నువ్వు సందేహించడాని కేముంది. నువ్వు ఏదయినా ఎప్పుడయినా నిర్భయంగా చెప్పవచ్చు. నేను కాలక్షేపంగా ఏదో రాసి పంపిస్తూ


వుంటే ఏదో పేరు వచ్చినమాట నిజమే కానీ, నాకెంత గౌరవం కల్గినా అది నీయొక్క సుశిక్షణ వల్లనే కదా! నే నెంత పేరు ప్రఖ్యాతులు పొందినా, ముందు నీ కూతుర్ని అనే గుర్తుంచుకో. ఏదయినా సంకోచించకుండా చెప్పొచ్చు. ఊఁ, కానీ మరి," అంది నవ్వుతూ సృజితాదేవి.

"నువ్వు నీ రచనావ్యాసంగంలో పడి ఏదీ పట్టించుకోవట్లేదు. ప్రదీప్ అను క్షణం చదివేది ఏమిటనుకొంటున్నావు? డిటెక్టివ్ నవలలు. వాడు చూసే సిని మాలు ఏమిటనుకొంటున్నావు! స్నేహి తులతోనే కదా అని వంపేస్తున్నావు నిశ్చింతంగా! రాత్రిళ్ళు వాడి కలవరింతలు వింటే అర్థమౌతుంది, ఆ పసి మనస్సు లలో చల్లదనం, మమతా, అప్యాయాను రాగాలు వెన్నెలలా విరజిమ్మాలేగానీ, కసీ, పగా, ద్వేషం, కాంక్షపోరాటాలూ, అందోళనాసక్తితో అనుక్షణం ఉత్కంఠ కల్గించే భయానక సంఘటనలూ కాదు. పగలంతా వాడు ధైర్యంగా ఆ కథలన్నీ చెల్లికి చెప్తూ దాన్ని హడలగొడతాడు. రాత్రిళ్ళు ఇద్దరూ భయపడుతూన్నట్లుగా కలల్లోనే ఏడ్చేస్తూంటారు. అది నీకు తెలుసా అసలు?" అని ఆవిడ అడిగేవరికి తలెత్తలేకపోయింది సృజితాదేవి.

"ఈనాటి కథల్లో, సినిమాల్లో ధైర్యం శౌర్యం! సాహసం ఎక్కడున్నాయి? ఎంతసేపూ హింస, ద్వేషం, కక్షలూ, కొట్లాటలేగా! అందుకే పిల్లలు ఏదివిన్నా క్రోధంగా మాటలు విసురుతున్నారు. రాన్రానూ శాంతం, సహనం, ప్రేమాభి మానాలూ, మమతానురాగాలూ పిల్లలకు దూరంచేస్తున్నారంటాను మీలాంటి తల్లి దండ్రుల్ని! కాదంటావా చెప్పు?"

ఆవిడ రెట్టించినా, జవాబివ్వలేని దాని లాగా మిన్నకుండిపోయింది ప్రఖ్యాత రచయిత్రి సృజితాదేవి.

"ఎవరో ఎందుకు? నిన్నూ నువ్వే వుదాహరణగా తీసుకో? ఏ దేశంలోనో, ఎవరో గ్రహాలూ - గందరగోళాలూ గురించి వ్రాశారనో, లేక సినిమా తీశా రనో తెలుస్తుంది. అంతే! పులినిచూసి నక్క వాత పెట్టుకున్నట్లుంది మీ తీరు. ఇంక అందరూ అదే పంథాలో మార్పులూ చేర్పులూ, మరిన్ని గందరగోళాలూ భయానక సంఘటనలూ సృష్టించి, ఇంకెన్నో కల్పించి, వూహించి మరీ రాస్తారు. అటువంటి నవలకే చకచకా ఆదరణ పొందేలాగా ప్రకటనలు చేసే స్తారు. అదే నిజం అనుకొన్న మిగతా వారు కూడా అదే పంథాలో రచనలు సాగించడం మొదలుపెడతారు. నిజాని కిప్పుడు మనదేశంలో కావాల్సింది ఎప్పుడో వందేళ్ళ తర్వాతో, లేక వేల సంవత్సరాల తర్వాతో భూమ్మీద జరగ బోయే అత్యద్భుతాలు కాదు; లేదా అంత రిక్షంలో వున్నవో-లేవో తెలీని గ్రహ




ఆ మాటకు తప్పనిసరిగా అనిశా వచ్చి కూర్చొంది.

పిల్లలేవేవో కబుర్లు చెప్తున్నారు. వాదించుకొంటున్నారు. వెక్కిరింపులూ, అల్లరీ, సినిమాల సంగతులూ అన్నీ ఒక దాని తర్వాత ఒకటి జరిగిపోతున్నాయి; కానీ వాళ్ళ కంచాల్లోని పదార్థాలే నిలబడి పోయాయి. అప్పడాలు తప్ప ఏవీ ఖాళీ కాలేదు.

పెద్దవాళ్ళకివేం పట్టలేదు. వాళ్ళ మనసుల్లో ఆందోళనా, భయం ప్రారంభమయాయి. తమ జీవితాలు అన్నీ అనుభవించాయి. ఈ పసివాళ్ళు ఇంకా వాళ్ళకి జీవితమే ప్రారంభం కాలేదు ఏమీ అనుభవించనేలేదు వాళ్ళింతవరకూ! మరి ఈ కత్తిల ప్రపంచంలో వాళ్ళు నిలద్రొక్కుకోగలరా? సవ్యంగా ముందుకు సాగగలరా?

అయోమయంగా భోజనాలు పూర్తి చేశారు.

పిల్లలు వాళ్ళ గదిలోకి వెళ్ళిపోయారు. అనిల్ చెయ్యి కడుక్కొంటున్నాడు. సృజిత గిన్నెలు తీసి లోపల పెడ్తోంది

"అయ్యోరామ! ఈ పిల్లలేం తిన్నారసి? అన్నీ కంచాల్లోనే వదిలేసి చెయ్యి కడిగేశారు. ఎంతెంత అన్నాలు క్రిందంతా పోసేశారో చూడు. ఈ పూటకి ఖాళీ కడుపుతోనే లేచి చక్కా పోయారన్న మాట. వీళ్ళకి బాగా చెప్పాలి లేకపోతే అసలు ఏం తెలీకుండా పోతోంది. బొత్తిగా అయోమయంలా పెరుగుతున్నారు. రోజూ వీళ్ళు పారేసేదాంతో మరో ఇద్దరు హాయిగా బతకొచ్చు. అన్నీ వృధా చెయ్యడమే కదా!" అవిడలా అంటూంటే భార్యాభర్తలిద్దంకీ మనసు

చిపుక్కుమన్పించింది.

పెద్దావిడని ఏమీఅనలేక అక్కడ్నించి వెళ్ళిపోయారిద్దరూ.

"అంచేత మనం ఏదీ పారేయకూడదన్నమాట. పంటలు పండించలేని మనం ఒకళ్ళు కష్టపడి పండించి పది మందికి ఉపయోగపడేటప్పుడు, మనం అవి పారేస్తే, పాపం చాలమందికి మనం అన్నం లేకుండా చేస్తున్నట్లే కదూ! మీకలా చెయ్యాలని ఇష్టముందా?"

"లేదమ్మమ్మా.... లేదు." అమ్మమ్మ ఆప్యాయంగా పెట్టే ముద్దలు తింటూ ఇద్దరూ అన్నారు. "మా బంగారుపిల్లలు మీరు. అందుకే అన్నీ పొదుపుగా వాడుకొని మనకు కావల్సినంతమట్టుకే వుంచుకోవాలన్నమాట, ఏదీ ఎవ్వరికీ లేకుండా చేసే హక్కు మనకి లేదు బాబూ ప్రతిదీ మంచిగా అర్థంచేసుకొంటూ జాగ్రత్తగా నేర్చుకోవాలి. ఏం?"

"అలాగే అమ్మమ్మా! ఇకనుంచి ఎప్పుడూ ఏదీ పారేయం మేం! అన్నీ కావాల్సినంతే తింటాం; నీ మాటే వింటాం." హామీ ఇచ్చేశారు పిల్లలు.

ఎప్పుడు అన్నం కలిపి తెచ్చిందో ఆవిడ! పిల్లలకి దగ్గరుండి శ్రద్ధగా తినిపిస్తున్నట్లే తిన్పించి, వాళ్ళ పసిమనసుల్లోకి పొదుపు అనే పాఠాన్ని కూడా జాగ్రత్తగా ఎక్కించేసింది ఆవిడ!

రోజూలాగే అలవాటుచొప్పున పిల్లలిద్దరికీ "గుడ్‌నైట్" చెప్పాలని అక్కడికి వచ్చిన భార్యాభర్తలిద్దరూ, ఆవిడ చేతిలోని ఖాళీఅయిన కంచాన్నీ, తృప్తిగా కూర్చొన్న పిల్లలనీ, చిర్నవ్వు నవ్వుతోన్న శారదమ్మనీ చూసి, కొద్దిసేపు క్రితం తమ మనసులో ఏర్పడ్డ భావానికి చింతించారు. ఆప్యాయంగా ఆవిడవంక చూశారు.

ఆ రాత్రంతా స్మృతికు నిద్ర పట్టనే లేదు. ఏమిటి తనిలాగై పోతోంది? ఆలోచన రాగానే, అత్యద్భుతమైన నేర్పుతో సంఘటనలను అల్లి చకచకా ఏకదీటుగా నవలలు పూర్తి చేయగలిగే తానేనా ఇలా నిరాశపడిపోతోంది. ఎన్నెన్నో విజ్ఞాన శాస్త్రబంధమైన నవలలూ, గ్రహాంతర ప్రదేశాల కాల్పనిక కథలూ, భవిష్య త్‌జీవితంలో మానవ జీవిత ప్రయాణగాథలూ వగైరా వగైరాలతో విలసిల్లుతున్న నేటి సాహితీకన్యకు. తానూ మరొక మాల మెడలో వేయాలనుకొంది. అంతే. కీర్తి ప్రతిష్ఠలు తన కిదివరకే పుష్కలంగా వున్నాయి. డబ్బుకు అసలే లోటులేదు. తను కేవలం రచయిత్రి కాబట్టి రాస్తోంది. తన పాఠకులను అలరించడానికి మాత్రమే రాస్తోంది.

అంతేగానీ, దేనికీ ఆశించి మాత్రం కాదు. అది తన మనఃసాక్షికే తెలుసు. అంతే.

ఉదయం లేచేసరికి బాగా తెల్లారిపోయింది. పిల్లల అలికిడే లేదు. గల




వాసులమధ్య జరిగే కొట్లాటలూ గొడవలూ అసలే కాదు.

ప్రజలంతా జీవితంలో ఎన్నో సమస్యలెదుర్కొంటూ బ్రతుకుతున్నారిప్పుడు. వరకట్న పిశాచి ఒక ప్రక్క, అవివాహితలుగా మిగిలిపోయి వ్యధితహృదయులై కుమిలిపోతున్నవారి వేదన ఒకప్రక్క, రాసిడీలు - దొంగతనాలకు తట్టుకోలేని నిట్టూర్పు లొకప్రక్క, ఎంతగా అరికట్టబడినా అక్కడక్కడా కన్పించే అపరిమిత కుటుంబాల బాధ లొకవంక, స్వైర విహారం చేసే లంచగొండి పిశాచి బారి మరో ప్రక్క, అస్పృశ్యుల కన్నీటి కథలు లొకవంక, ఉద్యోగినుల బాధ లింకొక వంకా, కల్తీలూ_నకిలీలూతో నరకమింకొంత, ఇలా క్షణక్షణం నరకం అనుభవిస్తూ వీరుండగా, ఏ సమస్యలూ ఈనాడు లేనేలేవన్నట్లుగా, ఎప్పటికాలాల గురించి ఏదేదో రాస్తూ పాఠకుల్ని భ్రాంతిలో పడేసేటందుకు నీ కలము మనసెలా ఒప్పిందే నృజీ! అది చెప్పు ముందు." ఆవేశంగా అడిగిందావిడ.

ఆ క్షణంలో ఆవిడ్ని చూస్తుంటే భారతమాత తన ఎదుట నిలిచి ఈనాటి తన సమగ్ర స్వరూపాన్ని చాటి చెప్తున్నట్లుగానే తోచింది నృజితకి. తన హృదయంలోని అజ్ఞానపు పొరలేవో తొలగిపోయినట్లన్పించింది.

"అమ్మా! నా కర్తవ్యం గుర్తుచేశావు. నీకు నేను మనసా వాచా ఋణపడి వున్నానమ్మా! తల్లిగా నీ కర్తవ్యం నువ్వు నెరవేర్చి నా అజ్ఞానాన్ని తొలగించి నన్ను సరియైన పంథాలోకి మలిచావు. నీ అభిలాష తీరుస్తానమ్మా! ఇది నిజం. నమ్ము నమ్ము" అంటూ లేచివచ్చి తల్లికి పాదాభివందనం చేసి, కర్తవ్యనిర్వహణ కుపక్రమించింది నృజితాదేవి. ★